

# ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలి

- దేవాదుల రిజర్వాయర్ లో ఉచిత చేపపిల్లల విడుదల..
- భవిష్యత్తులో మరో కోనసీమగా స్టేషన్ ఘనపూర్..
- ఎమ్మెల్యే డా రాజయ్య


**ధర్మసాగర్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినిగా చేసుకుని ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలని స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందిస్తున్న 12.52 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిజర్వాయర్ లోకి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లలో ముదిరాజులు సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నారని భావించి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజులను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవడానికి, లిముదిరాజుల ఆర్థిక పరిపుష్టి పెంపొందించుటకులి 8 సంవత్సరాలుగా ముదిరాజుల కోసం ఉచిత చేప పిల్లలు, రొయ్య పిల్లలు పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు. సమాజంలో రెండు పెద్ద కులాలు ఉంటే ఎస్సిలలో మాదిగ అయితే, బిసిలలో 104 కులాల్లో ముదిరాజులది పెద్ద కులమని భావించి ముదిరాజులకు అనుబందంగా ఉన్న తెనగల, గంగపుత్ర, ముత్తిరాశి అనే నాలుగు రకాల పేర్లు ఉన్నపటికీ ఈ నలుగురి కులవృత్తి చేపలు పట్టడమే ఆయన అన్నారు. కులవృత్తితో పాటు చిన్న చిన్న వ్యాపారాలకు అలవాటు పడి విద్యాపరంగా, సామాజికపరంగా, ఆర్థికంగా వెనకబడ్డారనే ఉద్యేశంతో ముఖ్యంగా ముదిరాజ్ లను ఆదుకోవాలనే ఆలోచనతో, భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా ఉచిత చేపపిల్లల్లు, రొయ్య పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారని అన్నారు. ముదిరాజులు మధ్య దళారుల చేతిలో మోసపోకుండా (గతంలోలాగా) ప్రతి సంవత్సరం దాదాపు కోటి చేపపిల్లల్లు, రొయ్య పిల్లల్ని ఇచ్చి అనేకరకలుగా వాటి పోషణ కోసం ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్సిడీతో వలలు, పట్టిన చేపలను అమ్ముకోవడానికి సబ్సిడీలో వాహనాలు, చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం, మార్కెట్ సదుపాయం, ప్రభుత్వం కల్పించిందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 46 వేల చెరువుల పునరుద్ధరణ, చెరువు కట్టలు మరమ్మతులు చేపట్టి అన్ని కులాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసే మహామనిషి ముఖ్యమంత్రి కేసీఆర్అని అయన అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ధర్మసాగర్, గండీరామారం, స్టేషన్ ఘన్పూర్, ఉప్పుగల్లు, చీటకోడూరు, అశ్వరావుపల్లి, నవాబుపేట ఎనిమిది రిజర్వాయర్లతో భవిష్యత్తులో నియోజకవర్గం మరో కోనసీమగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునగాల రాజు, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, ఎంపీటీసీలు రాజు యాదవ్, బొడ్డు శోభ, మత్స్య సంఘం అధ్యక్షులు సుధాకర్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, యాద కుమార్, నాయకులు ఎండి లాల్ మహమ్మద్, మాచర్ల రవీందర్, బొడ్డు ప్రతాప్, జోగు మొగిలి, మంద ఆరోగ్యం, పొడిశెట్టి వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులుబొడ్డు సోమయ్య , ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మత్స్య సహకార సంఘాల నాయకులు, సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం, అక్టోబర్ 5, 2023


## ఆదర్శ గ్రామాలుగా
# తెలంగాణ పల్లెలు

**పర్వతగిరి, అక్టోబర్ 4, మనం న్యూస్ :** పల్లె ప్రగతే దేశ ప్రగతి అని నమ్మిన ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలలో ఘననీయమైన అభివృద్ధిని తీసుకువచ్చి దేశానికే ఆదర్శంగా నిలిపారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పేర్కొన్నారు. మండలంలోని మాల్య తండా, గుగులోత్ తండా, తూర్పు తండా, ఏనుగల్లు గ్రామాలలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి 12 కోట్ల 65 లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే కి ఆయా గ్రామాల ప్రజలు కోలాటాలు, డప్పు చెప్పుల్లు, డిజే పాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణ పల్లెలు దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తున్నాయని తెలిపారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయని -మిగతా 2లో






## వినాయక ట్రస్ట్ భవన్ మండప నిర్మాణానికి
# శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ శివనగర్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ 34 వ డివిజన్ శివనగర్ వినాయక ట్రస్ట్ భవన్ మండప నిర్మాణానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు నేను నాయకుడిగా ప్రస్థానం మొదలుపెట్టిన నాడు కార్పొరేటర్ గా నా చేయి పట్టుకొని నా వెంటనే నడిచి గెలిపించారని నా వెన్నుదన్నుగా నిలిచారని వారికి సేవ చేయడం తన అదృష్టం -మిగతా 2లో

# రెండు మండలాలు మూడు వారధులు

- నెరవేరనున్న దశాబ్దాల నాటి కల
- 32 కోట్ల 78 లక్షల రూపాయల నిధులతో "పాకాల - మున్నేరు" వాగుపై చెక్ డ్యాం, హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంఖు స్థాపన
- చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట, అక్టోబర్ 4, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు 32 కోట్ల 78 లక్షల రూపాయల వ్యయంతో పాకాల మున్నేరు వారిపై చెక్ డ్యాం హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం చెన్నారావుపేట మండల కేంద్రంలో సర్పంచ్ కుండే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరై మాట్లాడుతూ -మిగతా 2లో

## వినాయక ట్రస్ట్ భవన్ మండప నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేందర్

**మొదటి పేజీ తరువాయి...** అని ఎమ్మెల్యే అన్నారు. నేడు వినాయక ట్రస్ట్ భవన్ మండపాలని శంకుస్థాపన చేయడం జరిగిందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని ఇట్లాగే తన వెంట నిలబడి రాబోవు ఎన్నికల్లో తనని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కొరారు. ఈ సందర్భంగా అక్కడ ఓ హస్య సన్నివేశం జరిగింది.కాలనీ మహిళలు అక్కడున్న కాలనీ పెద్దలు, బిఆర్ఎస్ పెద్దలకు కండువా కప్పి ప్రచారంలో మేమే ముందున్నమంటూ సంకేతం ఇవ్వాలని వారు ఎమ్మెల్యేను కోరగా ఎమ్మెల్యే నరేందర్ నవ్వుతూ దామోదర్, అశోక్, ఇతర పెద్దలకు కండువా కప్పి ఎమ్మెల్యే నవ్వులు పూయించారు. అక్కడున్న వారందరు ఒక్కసారిగా నవ్వి జయహో నరేందర్ కారు గుర్తుకు మన ఓటు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు పగడాల సతీష్, అక్షిత్, కాలనీ పెద్దలు, మహిళలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలనుకుంటే మోడీ అయ్య కూడా ఆపలేడు

**-ప్రజాస్వామ్య వాదులందరూ మోడీ వ్యాఖ్యలను ఖండించాలి**

**-తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష**

**మోదీ తెలంగాణ ప్రజలను కించపరిచేలా మాట్లాడుతున్నాడు.**

**-కేసీఆర్ ను విమర్శించే హక్కు మోదీకి లేదు...**

**ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



**జనగామ, అక్టోబర్ 4, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలనుకుంటే మోడీ అయ్య కూడా ఆపలేడని ప్రజాస్వామ్యవాదులందరు మోదీ వాఖ్యలను ఖండించాలని, తెలంగాణకు శ్రీరామ రక్ష అయినటువంటి సీఎం కేసీఆర్ను విమర్శించే హక్కు మోదీకి లేదని ప్రపంచ దేశంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ ప్రధానిగా వ్యవహరిస్తున్న మోదీ నీచ స్థాయికి దిగి కేసీఆర్ను విమర్శించడం సభ్యసమాజం సిగ్గుపడి తలదించ కునే పరిస్తితికి తెచ్చాడని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఘాటుగా విమర్శించారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్ గ్రామ శివారులోని టీఆర్ఎస్ భవన్లో జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యకుడు పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన విలేకర్ల సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. నిజామాబాద్ లో నిర్వహించిన బీజేపి ప్రజా గర్జన సభలో మోదీ కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ను ముఖ్యమంత్రిని చేయాలనుకేంటే ప్రధాని మోదీ పరిమీషన్ అవసరం లేదని తెలంగాణ ప్రజల ఆశీర్వాదం ఉంటే మోదీ అయ్య అడ్డం వచ్చినా కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేసుకుంటామని అన్నారు. తెలంగాణ ప్రాం త అభివృద్ధిలో భాగంగా ఉత్సవాలు నిర్వహించుకుంటుంటే బీజేపీ సన్నాసులు మోదీకి తెలయపరచడం లేదా అని ప్రశ్నించారు. ఏపీ విభజన చట్టంలో పొందపరిచిన హామీలను 9 సంవత్సరాలుగా ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న కాజీపేట్ రైల్వేకోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉప్పు ప్యాక్టరీని, తెలంగాణ ప్రాంతానికి 9 సంవత్సరాలుగా గిరిజన యునివర్సిటీని ఎందుకు ప్రకటించలేదో తెలపాలని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాని ఒక జోకర్ అన్నారు. పోలవరంకు జాతీయ హెూదా కల్పించినప్పుడు పాలమూరుకు జాతీయ హెూదా ఎందుకు కల్పించలేదో తెల్పాలని, ఇందులోనే తెలంగాణపై చవతి తల్లి ప్రేమలు చూపుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని తరిమి కొట్టాలని అన్నారు. దళిత, ముస్లిం మైనారిటీల వ్యతిరేఖి అయిన మోదీని దేశంనుండి తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని సందర్శించిన వకుళాభరణం కృష్ణమోహన్ రావు



**కరుణాపురం, అక్టోబర్ 4, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో నూతనంగా నిర్మించిన క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు సందర్శించారు. సోసైటీ ఆఫ్ క్రైస్ట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్ ఇటీవల అసియాలోనే అతిపెద్ద చర్చి నిర్మాణం చేశారు. ఈ మద్యకాలంలో సందర్శకులు తాకిడి పెరిగిపోయింది. చర్చి విశిష్టతను తెలుసుకున్న వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రత్యక్షంగా వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. సోసైటీ జనరల్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ జయప్రకాశ్ గోపు చర్చి యొక్క వివరాలు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్సన్‌రాజ్ కృషిని కృష్ణ మోహన్ రావు అభినందించారు.

## నాంపల్లి చర్చిలో చక్కని వాక్యోపదేశం అందించిన షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్



**నాంపల్లి, అక్టోబర్ 4, మనం న్యూస్ :** నాంపల్లి చర్చిలో షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్ ముఖ్య అతిథిగా హాజరై చక్కని వాక్యోపదేశం అందించి ఎంతో మందిని ఆత్మీయంగా బలపరిచారు.

## రెండు మండలాలు మూడు వారధులు

**మొదటి పేజీ తరువాయి....** ఖానాపూర్ మండల కేంద్రం నుండి చెన్నారావుపేటకు రావాలంటే మున్నేరు వాగు బ్రిడ్జి మీదుగా ఇక నుండి షాట్ కట్ రూట్ గా మారిపోతుందని.వాగు దాటే ప్రయత్నంలో వరదలో కొట్టుకు పోయి గల్లంతైన అనేక కుటుంబాలు ఇబ్బందులతో కూరుకుపోయాయని ఇకమీదట ఎవరూ ఇబ్బంది పడొద్దనే దృఢ సంకల్పం, సుదీర్ఘకాలపు సమస్యకు స్వస్తి చెప్పడానికే తాపత్రయం అన్నారు. గత పాలకులకు ఎవ్వరికీ రాని ఆలోచన పచ్చని పొలాల మధ్య చెక్ డ్యామ్, హైలెవల్ బ్రిడ్జీలతో రెండు మండలాల మధ్య అనుసంధానం.వాగులో గల్లంతైన బాధిత కుటుంబాల గోడును వినిపించి గత ముప్పై ఏండ్లలో నర్సంపేటను ఏలినోళ్ళు ఎం చేసిన్రో చెప్పండి..?¬ గలిచిన ఫస్ట్ టర్మ్ లోనే నేను ఏం చేసిన్నో చూపిస్తా ప్రజా వేదికగా ఓటర్ల తీర్పుకు సిద్ధం అంటూ వేదికపైనే ప్రతిపక్షులకు ఛాలెంజ్ విసిరాడు. గతంతో పోల్చితే గ్రామాల్లో మూడు రెట్లు సీసీ రోడ్లు,వ్యవసాయంలో మనమే టాప్, సమూలాభివృద్ధి దిశగా నిత్యం నా ఆలోచన ప్రజల బాగోగుల కొరకే నని అంతకంటే పెద్ద లక్ష్యాలేవి లేవు నాకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి ఏ ఆపదొచ్చిన తక్షణమే స్పందించే తత్వం నాది.కరోనా లాంటి ఆపద కాలంలో అర్రల నక్కి, ఎలక్షన్ల టైంలో హడావుడి చేసే బాపతి కాదు నేను అంటూ ప్రతిపక్షలపై విరుచుకుపడ్డాడు. నా ముందు చేయాల్సిన పని ఉందంటే, పూర్తిచేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ కష్టించే తత్వం మూలంగానే పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు, హాస్పిటల్ %డ% మెడికల్ కాలేజ్ తో పాటు నేటి చెక్ డ్యాం కం..బ్రిడ్జిల నిర్మానాల వరకు ఎంతో మేధో మథనం తత్ఫలితంగానే అభివృద్ధి కార్యరూపం దాల్చిందిన్నారు.నేటి కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన కార్యకర్తల ర్యాలీ ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమే."గేమ్ స్టార్ట్స్ నౌ" అంటూ ఎన్నికల సమర శంఖారావం ఊదాడు. ఈ కార్యక్రమం లో కంది కృష్ణారెడ్డి, బాల్నే వెంకన్న, సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి బుర్రి తిరుపతి, యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య, మురారి రవి, కందగట్ల సాంబయ్య, జెడ్పిక్ కో ఆప్షన్ నెంబర్ రఫీ, ఎంఎ గఫర్ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు





**మొదటి పేజీ తరువాయి....** అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే మార్గదర్శిగా సీఎం కేసీఆర్ నిలుపుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ ని అన్నారు. రైతుబంధు, భీమా, 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా రెండు పంటలు పండిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాల రూపకల్పన చేయడమే కాకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తోందని, పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంజరపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా

### -రూ 4 కోట్ల 30 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం



**సంగెం, అక్టోబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా సంగెం మండలం వంజరపల్లిలో బుధవారం ఉదయం పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో వాడవాడలా తిరుగుతూ ప్రజా సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రూ 4 కోట్ల 5 లక్షలతో వంజరపల్లి గ్రామం నుంచి ఊకల్ వరకు నూతన బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, రూ 25.50 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన అంతర్గత సిసి రోడ్లు, క్రీడా ప్రాంగణంలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన సాట్ చైర్మన్



**హన్మకొండ, అక్టోబర్ 4, మనం స్పోర్ట్స్ :** రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన క్రీడాకారులను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ అభినందించారు. బుధవారం హన్మకొండ లో జరిగిన సమావేశంలో ఇటీవల జరిగిన రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ యువజన క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కడియంను కలిసిన యువజన విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు



**లింగాల ఘనపురం, అక్టోబర్ 4, మనం న్యూస్ :** ఎమ్మెల్సీ, స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ని జనగామ యువజన విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సరబోజు బుచ్చిరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో ఆముడాల రమేష్, ఆరోగ్యం, కుంట రాజు యాదవ్ పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడులను ఉద్యమాలతో ఎదుర్కొంటాం






**- దాడులను గర్హిస్తూ రేపు భారీ ర్యాలీ**

**-ఐజేయూ,టీయూడబ్ల్యూజే పిలుపు**

**హైదరాబాద్:** పథకం ప్రకారం మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై దాడులకు, అక్రమ కేసులకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ఉద్యమలతోనే తగినరీతిలో బుద్ధి చెబుతామని ఐజేయూ, టీయూడబ్ల్యూజే సంఘాలు హెచ్చరించాయి. ఢిల్లీలో న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై, జర్నలిస్టులపై నిన్న పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే)ల ఆధ్వర్యంలో బుధవారంనాడు బషీర్ బాగ్ లో నిరసన ప్రదర్శన జరిగింది. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంపాదకుడు కె.రామచంద్రమూర్తి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ కుమార్, కల్లూరి సత్యనారాయణ, హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శంకర్ గౌడ్, షౌకత్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏ రాజేష్, బీ కిరణ్ కుమార్, కల్కురి రాములు, జనం సాక్షి సంపాదకుడు రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజేయూ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్రంగా పనిచేసే జర్నలిస్టుల మీద, మీడియా సంస్థల మీద కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం దాడులు చేస్తూ మీడియా గొంతు నొక్క డానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఇందులో భాగంగానే న్యూస్ క్లిక్ పోర్టల్ లో పని చేస్తున్న 46 మంది జర్నలిస్టులను ప్రశ్నించి, కొందరిని అరెస్టు చేయడం దేశంలోని జర్నలిస్టులకు విస్మయం కలిగించిందని అన్నారు. ఈ దాడులకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఐజేయూ, ఇతర సంఘాలు కార్యచరణ రూపొందిస్తున్నాయని చెప్పారు. కే రామచంద్ర మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను, అధికార పార్టీ భావజాలాన్ని విమర్శిస్తూ రాసే వారిని లక్ష్యంగా పెట్టుకొని ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని సమైక్యంగా ప్రతిఘటించాలని జర్నలిస్టు సంఘాలకు, మేధావులకు ప్రజాస్వామ్యవాదులకు ఆయన పిలుపునిచ్చారు.

**రేపు భారీ ర్యాలీ**

న్యూస్ క్లిక్ జర్నలిస్టులపై జరిగిన దాడులను గర్హిస్తూ గురువారం నాడు ఉదయం 11గంటలకు, బషీర్ బాగ్%ూ%ఆ లోని ఎల్బీ స్టేడియం ప్రక్కన ఉన్న తమ కార్యాలయం నుంచి ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించినట్లు ఐజేయూ, టీయూడబ్ల్యూజే నాయకులు కే.శ్రీనివాస్ రెడ్డి, ఎన్.శేఖర్, కే.విరాహత్ అలీ తెలిపారు. విశ్రాంత న్యాయమూర్తులు, సంపాదకులు, న్యాయవాదులు, విద్యావేత్తలు, పౌర సంఘాల కార్యకర్తలు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొంటారని వారు చెప్పారు.

### మహనీయుల చరిత్రను గుర్తించని

# మోడీకి దేశాన్ని పాలించే హక్కు లేదు

**-సర్పంచ్ స్థాయికి దిగజారిన మోడీ**

**-ఖబర్దార్ మోడీ వొళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి మోడీ**

**-తెలంగాణ ప్రజలే కేటీఆర్ ను ముఖ్య మంత్రిని చేసుకుంటారు**

**-ఎర్ర కొటలో బీఆర్ఎస్ జండా ఎగరేస్తాం**

**-అన్ని మతాల పండుగలను గౌరవిస్తున్న కేసీఆర్**

**-జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి**



**జనగామ, అక్టోబర్ 4, మనం ప్రతినిధి :** దేశం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను గుర్తించని మోడీకి దేశాన్ని పరిపాలించే హక్కు లేదని త్వరలోనే ఎర్రకోటలో బిఆర్ఎస్ జెండాను ఎగరవేయడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఓం సాయి గార్డెన్లో ఏర్పాటుచేసిన బతుకమ్మ చీరలు, ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గతంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తమ వద్దకు వచ్చి కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ చెప్పాడని అది నేను తిరస్కరించానని చెప్పడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. తెలంగాణకు ముఖ్యమంత్రి కేటీఆర్ కావాలంటే తెలంగాణ ప్రజలు ఓటు వేయాలి కానీ ప్రధానిని అడగవలసిన అవసరం లేదని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశ ప్రధానిగా ఉండి సర్పంచి స్థాయిలో మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. ఇంకోసారి తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని దమ్ముంటే దేశ సంపదను పెంచుకోవాలని 29 రాష్ట్రాలలో తెలంగాణ భేష్ అని మీరేకదా చెప్పింది ప్రపంచ దేశాలే తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బేషంటున్నాయని మా వాటా మాకివ్వు అదేదో అభివృద్ధి చేసుకుంటామని నీవు అసమర్థత ప్రధానివని ఘాటుగా విమర్శించారు. మహనీయులు చరిత్రను గుర్తించని నీకు పాలించే హక్కు లేదని ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని పది సంవత్సరాలుగా పాలించిన నీవు దేశం కోసం పోరాడిన మహనీయుల చరిత్ర నీకు తెలియదని ఖబర్దార్ మోడీ అంటూ ఘాటుగా విమర్శించారు. అన్ని మతాలను గౌరవిస్తున్న కేసీఆర్ తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని మతాలను గౌరవిస్తూ ప్రతి పండుగకు ప్రాధాన్యతనిస్తూ అన్ని మతాల వారికి లబ్ధి చేకూరే విధంగా పథకాలను ప్రవేశ పెడుతూ మతాలను గౌరవిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్ లో బుధవారం బతుకమ్మ పండుగ చీరల పంపిణీ తోపాటు యువకులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసిన ఎంపీపీ జెడ్పిటిసి



**హసన్‌పర్తి, అక్టోబర్ 4, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేతపాక సునీత రాజు, జెడ్పిటిసి రేణి కుంట్ల సునీత ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలోని క్రీడాకారులకు ఎంపీపీ, జడ్పిటీసిలు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. వీటితోపాటు వివిధ గ్రామాలలోని మహిళలందరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా దసరాకు పంపిణీ చేస్తున్న చీరలను లాంచింగ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్, మండల యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి, మల్లారెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి,విజయ్ కుమార్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## దళిత బంధు న్యాయబద్దంగా ఇవ్వాలి

### -ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి విజయ్



**హనుమకొండ టౌన్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నియోజకవర్గాలలో దళిత బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మి, పథకాల కోసం అందరి దగ్గర పేర్లు తీసుకోండి, వారిలో వారికి తగాదా అయ్యేలోపు ఎన్నికల నోటిఫికేషన్ వస్తది, అయిపోయాయే అంటూ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడిన మాటలను విధానాన్ని ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది, గులాబీ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు ఇవ్వాలని అనుకుంటే మీ టిఆర్ఎస్ పార్టీ ఫండ్ నుండి ఇచ్చుకోండి. కానీ ప్రభుత్వ ఖజానా మీ కార్యకర్తలకు ఖాతాలకు మళ్లిస్తే దళితుల తిరుగుబాటు తప్పదని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం, మాదిగ, మాదిగ ఉపకులాల వర్గాలకు అనగారిన వర్గాలను గుర్తించి దళిత బంధును న్యాయబద్ధంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షాన ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఇల్లందుల భాస్కర్, తాళ్లపల్లి యోబు, పవన్, మధు, వీరన్న, శంకర్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటికి పెద్ద దిక్కు ముఖ్యమంత్రి కేసీఆర్

### ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



**చిల్పూర్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** పేదింటికి పెద్ద దిక్కు లాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నాడని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజు అన్నారు. మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అంద చేసే కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ వారి భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తూ ఆయా కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెడుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని ఆయన అన్నారు. చిల్పూర్ మండలంలోని 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 77 లక్షల 8352 విలువైన చెక్కులను ఆయా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. అంతేకాక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ సొంత మేనమామ లాగా వ్యవహరిస్తూ ఆడబిడ్డ పెళ్లికి ఒక లక్ష 116 రూపాయలను కట్నంగా అందిస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలోని మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి బంగారు భవిష్యత్తుకు ప్రణాళిక రూపొందించిన ఘనత సీఎం కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు. 2014 నుండి నేటి వరకు రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలను వెచ్చించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా పరిశుద్ధమైన మంచినీళ్లు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అంతేకాక మిషన్ కాకతీయ ద్వారా రైతన్నలకు మూడు పంటలకు సాగును అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వాన్ని అని ఆయన అన్నారు. ఇలాంటి ఘనత కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలసముద్రంలో అపోలో నూతన క్లినిక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**హనుమకొండ, అక్టోబర్ 4, మనం న్యూస్ :** బాలసముద్రంలో అపోలో క్లినిక్స్ కొత్త కేంద్రాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ప్రఖ్యాత అపోలో హాస్పిటల్స్, అపోలో హెల్త్, లైఫ్ స్టైల్ లిమిటెడ్ గ్రూప్ లో భాగమైన అపోలో క్లినిక్స్ సరికొత్త బ్రాంచ్ ని బుధవారం హనుమకొండ బాలసముద్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అపోలో నేషనల్ హెడ్ తరుణ్ గులాటి లు మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో నేషనల్ హెడ్ తరుణ్ గూలటి మాట్లాడుతూ మెడికేర్‌లో భారతదేశం యొక్క అత్యంత విశ్వసనీయ పేర్లలో అపోలో ఒకటని ఈ క్లినిక్ సదుపాయం అద్భుతమైన నిపుణులు, అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణతో ఒకే కేంద్రంలో అన్ని సేవలను అందిస్తుందని సమర్థవంతమైన స్క్రీనింగ్, ఖచ్చితమైన రోగనిర్ధారణ, సమర్థవంతమైన చికిత్స, ఫాస్ట్-ట్రాక్ సొల్యూషన్స్ మొత్తం కుటుంబానికి, అపోలో క్లినిక్‌లు అందరికీ 360 డిగ్రీల సంరక్షణను అందజేస్తామని హామీ ఇస్తున్నాం అన్నారు. బాలసముద్రం లో అపోలో షుగర్ క్లినిక్‌లను, డెంటల్ క్లినిక్‌ని, మల్టీ స్పెషాలిటీ ఓపీడీ కలిగి ఉన్నామన్నారు. అపోలో క్లినిక్ లో ప్రముఖ స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్‌తో సంప్రదింపులు, దయాగ్నోస్టిక్స్, ప్రివెంటివ్ మాస్టర్ హెల్త్ చెకప్‌లు షుగర్ కేర్, దంత వైద్యం, ఫిజియోథెరపీ, అలెర్జీ పరీక్ష, ఆర్థరైటిస్ చెకప్, డెర్మటాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఈఎన్టి, న్యూరాలజీ, నెఫ్రాలజీ, టీకాలు, హెల్త్, హోమ్ ఫార్మసీ, ఫిజియోథెరపీ, సైకియాట్రీ సేవలు అందుబాటులో ఉంటాయని, అపాయింట్‌మెంట్ బుకింగ్, హోమ్ శాంపిల్ కలెక్షన్ కోసం 0807 4545 143, 0870 3545 143 కు కాల్ చేయగలరని తెలిపారు.

# హత్య కేసులో ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు




**హసన్‌పర్తి, అక్టోబర్ 4, మనం న్యూస్ :** సెప్టెంబర్ 30 వ తేదీన బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు తుమ్మల రాజును హత్య చేసిన ఐదుగురు నిందితులను హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్లో కాజీపేట ఏసిపి డేవిడ్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడిపల్లి గ్రామానికి చెందిన తుమ్మల రాజు, అనంతసాగర్ గ్రామానికి చెందినటువంటి బైరకాని కుమారస్వామి కూతురును వేధించుచున్న విషయంలో కుమారస్వామి అతని కొడుకు శివ కుమార్, అతని బావమరిది ఎల్లబోయిన అనిల్, అతని అల్లుడు సంజీవులు కలిసి చంపేయాలని పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు. హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన తుమ్మల రాజు ను, అనంతసాగర్ గ్రామానికి చెందిన బైకాని కుమారస్వామి, బైకాని శివ, బైకాని కేతామ, నాగూర్లపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన అనిల్, న్యూ శాయంపేట కు చెందిన మామిండ్ల సంజీవ్ ఐదుగురు కలిసి పథకం ప్రకారం అనంతసాగర్ గ్రామంలో తుమ్మల రాజును కొట్టి, హత్య చేసి జయగిరి గ్రామం దగ్గర ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ లో పడవేసినట్లు తెలిపారు. మృతుని డెడ్ బాడీ గురించి హసన్ పర్తి పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి శోధించగా వర్ధన్నపేట వద్ద కట్రియల్ గ్రామం కెనాల్ లో తుమ్మల రాజు శవం దొరికిందని తెలిపారు. మృతుని భార్య తుమ్మల రవళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ గోపి తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు సురేష్ కుమార్, అశోక్ కుమార్, ఎండి వలి, రాజు, హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆవిర్భావం

### -హనుమకొండ వేదికగా సన్నాహకసమావేశం



**వరంగల్/హనుమకొండ, అక్టోబర్ 4, మనం న్యూస్ :** మీడియా రంగంలో తమ ఐక్యత కాపాడుకోవడం, హక్కుల పరిరక్షణ ధ్యేయంగా తెలంగాణ ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆవిర్భవించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రం వేదికగా హనుమకొండ హంటర్ రోడ్ లోని ఓ ప్రైవేటు వేడుక మందిరంలో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లాలోని వివిధ జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులు హాజరై మీడియా రంగంలో వస్తున్న నూతన పోకడలు ముఖ్యంగా ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు తమ హక్కులు సాధించుకోవడం ఐక్యతను చాటుకోవడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. తెలంగాణ ప్రింట్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొల్లా కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్నాహక సమావేశంలో కో కన్వీనర్లు కంకణాల సంతోష్, కట్కూరి రవికుమార్, ఊటుకూరు సాయిరాం, బొమ్మగాని ఆదర్శ గౌడ్, అల్వాల సదాశివుడు సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, సంఘాల నాయకులు మాట్లాడుతూ మీడియా రంగంలో ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఉనికి కష్టతరంగా మారుతుందని ఇలాంటి తరుణంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఐక్యంగా అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏర్పాటైన నూతన ప్రింట్ మీడియా అసోసియేషన్ ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ఏ రాష్ట్ర యూనియన్ కి, ఇతర జర్నలిస్టు సంఘాలకు వ్యతిరేకం కాదని అదేవిధంగా అనుబంధ సంఘం కూడా కాదని అడహాక్ కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు. త్వరలో సభ్యత్వ కార్యక్రమం పూర్తిచేసుకుని అన్ని జిల్లాల్లో సంఘాన్ని విస్తరించడం మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం తమ లక్ష్యం అని తెలిపారు. ఈ ప్రస్థానంలో ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న అందరి జర్నలిస్టులు మండల, జిల్లా స్థాయిలో పనిచేసేవారు, స్టాఫర్లు, జిల్లా ప్రతినిధులు, ఇంచార్జిలను కలుపుకొని వెళ్లాలని నిర్ణయించారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. నూతనంగా ఆవిర్భవించిన అసోసియేషన్ కు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే డా రాజయ్య



**ధర్మసాగర్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం పెరుగుతుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా మంజూరు అయిన క్రీడా స్పోర్ట్స్ కిట్లను, బతుకమ్మ పండుగ సందర్భంగా కోటిమంది మహిళా తల్లులకు ప్రభుత్వం అందించే చీరల పంపిణీని, ధర్మసాగర్, వేలేరు మండలాల్లోని పలు గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఇటీవల కాలంలో సీఎం కప్ పేరిట క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా మా తల్లులకు రాష్ట్ర ప్రభుత్వ కానుకగా కోటి మంది మహిళలకు బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సీఎం కప్ ద్వారా 18 రకాల క్రీడలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలను ఇటీవల నిర్వహించడం జరిగిందని, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనే సీఎం కప్ పేరిట క్రీడలు నిర్వహించినట్లు ఆయన అన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఉద్దేశంతో మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 12,769 గ్రామ పంచాయతీలు, ఆవాసాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17000 గ్రామీణ క్రీడా ప్రాంగణములను నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువత పెడతారిలో పోకుండా, వ్యసనాలకు బానిస కాకుండా, ప్రతిరోజు క్రీడల పై దృష్టి సారించి సన్మార్గంలో పయనించడానికి గ్రామీణ క్రీడా పోటీల నిర్వహణ ఎంతగానో దోహదపడతాయన్నారు. యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి, గ్రామీణ స్థాయి నుండి దేశానికి అత్యుత్తమ క్రీడాకారులను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా రాజయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. క్రీడా పోటీల నిర్వహణ వలన రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా క్రీడా నైపుణ్యంలో శిక్షణ ఇప్పించి వారిని జాతీయ, అంతర్జాతీయ, కామన్వెల్త్ ఒలంపిక్ పోటీలకు పంపిస్తుందన్నారు.

# సంక్షేమ సభ ఏర్పాట్లను, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అక్టోబర్ 6 వ తేదీ వరంగల్ తూర్పు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న సంక్షేమ సభ ఏర్పాట్లను డిసిపి భారీ, ఆర్డీఓ ప్రజాప్రతినిధులతో కలిసి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరిశీలించారు. అనంతరం అదేరోజు మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్న దుపకుంటలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పోలీస్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు.

## బిషప్ బెరాటా స్కూల్‌లో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం



**కాజీపేట, అక్టోబర్ 4, మనం న్యూస్ :** కాజిపేట్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బిషప్ బెరాటా స్కూల్ లో ట్రాఫిక్ పై అవగాహణ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వుల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం భోజరాజు, కాజిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె సుజాత, ఎస్ఐ ఆర్ రామారావు, బ్రదర్ ప్రతాప్ రెడ్డి, బిషప్ బెరాటా స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యములో అవగాహనా కార్యక్రమం నిర్వహించడము జరిగింది. ఈ సందర్బంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ మైనర్ అయిన పిల్లలు ఎట్టి పరిస్థితులలో డ్రైవింగ్ చేయకూడదు అని, మైనర్ డ్రైవింగ్ చేసి పోలీస్ వారికి పట్టుబడితే పేరెంట్స్ కి జైలు శిక్ష పడుతుంది అని తెలిపారు. పేరెంట్స్ టూ వీలర్ డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, ఫోర్ వీలర్ డ్రైవ్ చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సూచనలను పిల్లలు, వారియొక్క పేరెంట్స్ తప్పకుండ పాటించే విధముగా తెలియచేయడానికి అవగాహనా సదస్సు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది స్టూడెంట్స్, బిషప్ బెరాటా స్కూల్ యాజమన్యం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి వర్ధన్నపేట టీం లీడర్ గొలుసుల రంజిత్ అన్నారు. వరంగల్ డిపిఆర్ఓ అయూబ్ అలీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట బస్టాండ్ లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటతో 18 సంవత్సరాలు నిండిన ఆడ, మగ వారు తమ పేర్లను నమోదు చేసుకుని ఓటరు ఐడి కార్డును తీసుకొని ఓటు హక్కును వినియోగించుకోవలసిందిగా వారు తెలిపారు. కళాకారుల ఆటపాటలతో ఈ ప్రాంత ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గొలుసుల రంజిత్, వెంకటేశ్వర్లు, విజ్జగిరి గణేష్ , కుమారస్వామి, బరిగల బాబు, సంపత్ కుమార్ పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నన్నపునేని



**వరంగల్ టౌన్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** 28 వ డివిజన్ లో 3 కోట్ల 16 లక్షల వ్యయంతో జరగనున్న పలు సిసి రోడ్లు, డ్రైనేజ్, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి బ్రహ్మాండంగా జరుగుతుందని, అభివృద్దే లక్ష్యంగా పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నేడు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని పనులు త్వరిగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందే కల్పన నవీన్, డివిజన్ ముఖ్య నాయకులు, కాలనీల పెద్దలు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు

# రాజకీయ జన్మనిచ్చిన కాజీపేట బస్టాండ్ నిర్మాణమేది...?

**-కాజీపేట అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే....**
**-ఐలమ్మ విగ్రహాన్ని కూల్చడం శాసనసభ్యునికి తెలియదా..?**
**-వరంగల్ నగరానికి ఏటా 300 కోట్ల రూపాయల బడ్జెట్ ఎక్కడ ...?**
**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి..**



**కాజీపేట, అక్టోబర్ 4, మనం న్యూస్ :** మీ కుటుంబానికి రాజకీయ పునాది వేసిన కాజీపేట బస్టాండ్ నిర్మాణం ఏమైందని, కాజీపేట బస్టాండ్ ఉద్యమంతో దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబం ఎమ్మెల్యేగా గెలిచి నేటి వరకు విస్మరించారని హన్మకొండ బస్టాండ్ పునర్నిర్మాణం కోసం 100 కోట్ల రూపాయలు విడుదల చేశానని శంకుస్థాపనకు కేటీఆర్ వస్తున్నారని ప్రకటన చేయడం సిగ్గుచేటని కాజీపేట ప్రజలకు జవాబు చెప్పాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాజీపేట ప్రాంతం రైల్వే పరంగా, స్లమ్ ఏరియాతో ఉన్నటువంటి ప్రజానీకం ఉంటారని, ఇక్కడ ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే హడావుడి ఆర్భాటాలు చేయడం ఓట్లు దండుకొని కాజీపేట అభివృద్ధిని విస్మరించడం ప్రభుత్వచీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ కుటుంబానికి అలవాటుగా మారిపోయిందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ కార్పొరేషన్ లో కమిషనర్ ఫోర్జరీ సంతకం చేసి సుమారు రెండున్నర కోట్లకు పైగా ప్రజాధనాన్ని అవకతవక్కలకు పాల్పడి దుర్వినియోగం చేసిన అధికారిని రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా తెల్లవారిసరికే అరెస్టు చేసి రిమాండ్ చేయడం వెనుక ఉన్న రహస్యం బయటపెట్టాలని వారి వెనుక స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధుల హస్తం ఉందని, పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఫాతిమా నగర్ జంక్షన్ లో తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు వీరనారి "చాకలి ఐలమ్మ" విగ్రహాన్ని అపహరించుకపోయిన దొంగలను వెంటనే పట్టుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కు తెలియకుండా మున్సిపల్ అధికారులు తొలగిస్తారా ? ప్రజలు అర్థం చేసుకోవాలని, కులాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమానికి ఒడిగట్టారని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా రాజేందర్ రెడ్డి ఖండించారు. రజక సంఘంతో సంబంధిత మున్సిపల్ అధికారులు చర్చలు జరిపి వెంటనే చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీ సీట్ల కేటాయింపు లో అవకతవకలు జరిగాయని, యూనివర్సిటీ విద్యార్థుల హాస్టల్ సౌకర్యాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, గత 28 రోజులుగా విద్యార్థులు ఆందోళనలు, నిరసనలు చేస్తుంటే వారి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ జవాబు చెప్పాలన్నారు.

# ఆడపడుచులకు చీరల పంపిణీ

**-కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
**-మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య**



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని రైతు భవనంలో ఏర్పాటుచేసిన షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల తో పాటు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ రేఖ గట్టయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రభుత్వం ఏర్పడ్డాక బతుకమ్మ పండుగకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామానికి నిధులు అందించి సంతోషంగా ఆదుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని వారన్నారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా వారి కుటుంబంలో పెళ్లి అయిన ఆడపడుచులకు అందించి తనవంతుగా సహాయాన్ని అందిస్తున్నారని ఏ రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాలు లేవని వారన్నారు. రానున్న రోజులలో ప్రజాప్రతినిధులు తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ముందడుగు వేయాలని ఇంకా సమయం ఉందని ఒకవేళ ప్రభుత్వం ఎన్నికలకు వెళితే ఎన్నికల కోడ్ వస్తుందని కేవలం గ్రామాల అభివృద్ధికి పని చేయాల్సిన అవసరం ప్రజా ప్రతినిధులకు మీపై బాధ్యత ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, జడ్పిటిసి మారపాక రవి, ఎంపీటీసీ గన్న నరసింహులు, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఐదు మండలాల్లో చెందిన అధికారులు పార్టీ ప్రజాప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆర్ డి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఆధ్వర్యంలో గెట్ టుగెదర్

**హసన్పర్తి, అక్టోబర్ 4, మనం న్యూస్ :** ఆర్ డి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం రామారంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గెట్ టుగెదర్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాలచైర్మన్ కే రామమూర్తి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు సరస్వతి చిత్రపటానికి కళాశాల యజమాన్యం జ్యోతి ప్రజ్వల చేసి పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్



మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. మేధావులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు .ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బి మల్లేశం, డైరెక్టర్ కె రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మాండమైన అభివృద్ధి చేస్తూ అన్నివర్గాలను ఆదుకుంటున్నాం



**వరంగల్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 వ డివిజన్ చింతల్ లో 3 కోట్ల 2 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్ తో కలిసి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతపాలకులు హయాంలో ఈ ప్రాంత అభివృద్ధి నోచిపోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే ఈ ప్రాంతమంతా గొప్పగా అభివృద్ధి చెందుతున్నదన్నారు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు త్వరిగతిన పూర్తి అవుతాయని ఈ ప్రాంతమంతా అద్భుతంగా మారిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. సిసి రోడ్లు డ్రైనేజీలు ఇతర అభివృద్ధి ప్రజలకు నియొకవర్గ వ్యాప్తంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు చూస్తామన్నారు ఇప్పటికే ఈ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నేడు మూడు కోట్లతో మరింత అభివృద్ధి చేయబోతున్నామని డిప్యూటీ మేయర్ షమీమ్ మసూద్ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంత మైనారిటీలను, దళితులు సబ్బండ వర్గాలను గొప్పగా ఆదుకుంటున్నామని మైనారిటీ బంధు, గృహలక్ష్మి దళిత బంధు డబల్ బెడ్ రూమ్ ఇలా మరెన్నో కార్యక్రమాలు మంత్రి కేటీఆర్ 6 వ తేదీన రాబోతున్న సందర్భంగా అందరికీ అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు ఎలుపుకొండ యాకయ్య, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, డివిజన్ ముఖ్యనాయకులు మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు, కాలనీల పెద్దలు హాజరయ్యారు



# బిఆర్ఎస్‌లో జోరుగా చేరికలు



**గీసుగోండ, అక్టోబర్ 4, మనం న్యూస్ :** గీసుగొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతున్నది. బుధవారం మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యాదవ సంఘం ఉపాధ్యక్షులు నాగనబోయిన మల్లయ్య, వార్డు మెంబర్లు సింగనబోయిన ఓదెలు, పల్లికొండ కుమారస్వామి, నాయకులు పల్లికొండ నాగరాజు, బోయిని మల్లేష్, కావటి మల్లయ్య, పేర్ల సుధాకర్, యాదండ్ల అయిలయ్య, పేర్ల రవి, బండి అనిల్, పల్లికొండ రాకేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరగొని రాజుకుమార్, జడ్పీటిసి పోలీస్ ధర్మారావు, వైస్ ఎంపిపి రడం శ్రావ్య భరత్, బొడకుంట్ల ప్రకాష్, గోనె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అభివృద్ధి పనుల ప్రారంభం



**వరంగల్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేస్తున్నారు అందులో భాగంగా 38 వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు వద్ద 4 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజి, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన పనులను ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి పనులను చేపట్టామని 4100 కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు నియోజకవర్గం లోని 3వ డివిజన్లో నేడు 4 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికి ఎంతో అభివృద్ధి చేశామని మెయిన్ రోడ్లు అన్ని ఇప్పటికి పూర్తి చేశామని అంతర్గత సిసి రోడ్లు పూర్తి దిశగా సాగుతున్నామన్నారు ప్రతి డివిజన్లో కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో సంక్షేమ పండుగ జరుగుతుందని 6 వ తేదీన మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సుమారు 15 వేల మందికి సంక్షేమ పథకాలు అందించబోతున్నామని ఖిలా వరంగల్ లోని గ్రౌండ్లో నిర్వహించనున్న ఈ సంక్షేమ సభకు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ని బలపరుస్తూ తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కి బహుమతిగా అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, వివిధ కాలనీల పెద్దలు, మహిళా నాయకులు, దేవాలయ చెర్మన్లు హాజరయ్యారు

## బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



**వరంగల్ రూరల్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలకు అందిస్తున్న బతుకమ్మ కానుకలను (చీరెలు) సంగెం మండలం వంజరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. మహిళల అభివృద్ధికి కృషి చేస్తూ, వారికి అండగా నిలిచి, వారి ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఎమ్మెల్యే అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు,రైతు బంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనీవినీ ఎరగని రీతిలో సంక్షేమ సభ

**- ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్**

**- ఖిలా కోట వాకింగ్ గ్రౌండ్ లో భారీగా ఏర్పాట్లు**

**- పాల్గొననున్న లబ్ధిదారుల కుటుంబాలతో సహా 60 వేల మంది**

**- రాష్ట్రంలో కనీవినీ ఎరగని స్థాయిలో కేటీఆర్ కు స్వాగతం పలుకుతాం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**




**వరంగల్, అక్టోబర్ 4, మనం ప్రతినిధి :** అక్టోబర్ 6 న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరగనున్న అభివృద్ధి, సంక్షేమ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీ రామారావు రానున్నట్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ సభ జరగనున్న ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో బుధవారం ఎమ్మెల్యే నరేందర్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే ........ఇది పూర్తీ ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ సమావేశం. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కులుంబాలు 15 వేల మందితోపాటు వారి కుటుంబాలతో పాటు మిగతా ప్రజలు సుమారు 60 వేల మందితో సమావేశం జరగనుంది. ఇప్పటివరకు నియోజకవర్గంలో ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో 2200 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 1100 దళిత బంధు, 4,086 డిసెబల్ పెన్షన్స్, 3000 గృహలక్ష్మి, 786 కల్యాణలక్ష్మి, 60 షాదీముబారక్, 180 మందికి కుట్టుమిషన్లు పంపిణీ, 381 మంది రైతులకు పంటనష్ట పరిహారాలు, 18 మంది ప్రైవేట్ సెక్టార్ లో ఆర్గనైజర్ లో ఉన్న వారికి స్థల పంపిణీ చేయడం జరుగుతుంది. తెలంగాణ రాకముందు పరిస్థితులు, వచ్చాక ఈ ప్రాంతాన్ని ఎలా ముందుకు తీసుకొచ్చామనే విషయాలను ప్రజలకు ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించబోతున్నాం. తెలంగాణ ప్రగతి గురించి సవివరంగా చెప్పడమే ప్రధాన అంశంగా ఈ సమావేశం ఉంటుంది. సభ కోసం జిల్లా మంత్రివర్యులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, అలాగే స్టేట్ చైర్మన్లు, కార్పొరేటర్లు, అందరం కూడా సంయుక్తంగా సభలో సక్సెస్ చేసుకుంటాం. తెలంగాణలో ఎన్నికల శంఖారావం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే జరగనుంది. కార్యకర్తలు కూడా చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఎందుకంటే ఒక మైన్యూట్ అబ్జర్వేషన్ తో అందరీ సంప్రదించి, నిరుపేదలు ఎవరో గుర్తించి సంక్షేమ పథకాలను అందజేశాం. అన్ని వర్గాల ప్రజలు, అలాగే అర్హులైన జర్నలిస్టులకు సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుంది. ఎవరినీ వదలకుండా ప్రతి ఒక్క వర్గాన్ని కేసీఆర్ తమ సంక్షేమ పథకాలతో దగ్గరయ్యారు. తెలంగాణ భాషలో చెప్పుకోవాలంటే ఒక తీన్మార్ గా ఈ సమావేశం జరుగుతుంది. ఉదాహరణకు రెండు మూడు విషయాలు చెప్తాను.. నిరుపేదలు వారి జీవితకాలంలో ఇల్లు కట్టుకోలేని పరిస్థితి, ఇల్లు గడవలేని పరిస్థితి, సొంత స్థలం ఉండి ఇల్లు లేని, లేదా కూలిపోయే దశలో ఇల్లు ఉన్నవారికి గృహలక్ష్మి పథకాన్ని అందిస్తున్నాం. నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా వారి కుటుంబాలలో మంచి భవిష్యత్తును కనపడేలా ఆ సంక్షేమ సమావేశం జరుగుతున్నది కాబట్టి ఈ సమావేశానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతీ ఆడబిడ్డలు, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలి. నేను శాసనసభ్యుడిగా రెండోసారి మీ ముందుకు వస్తున్నాను. కచ్చితంగా నేను చేసింది అంతా కూడా ఆరోజు ఒక నివేదికను నా ప్రసంగంలో వినిపిస్తా.. నేనేం కష్టపడ్డాను, ప్రభుత్వం ఏం సహకారం చేసింది, మీ అందరి కూడా నేను పడ్డ కష్టాన్ని మీరందరూ కూడా వచ్చి వింటారని ఆశిస్తున్నా.. ఏది ఏమైనా కూడా మంత్రి కేటీఆర్ కు రాష్ట్రంలో ఎక్కడా జరిగినటువంటి గ్రాండ్ వెల్కమ్ చెప్పుదాం అన్నారు.

## 20 వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ టౌన్, అక్టోబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేస్తున్నారు అందులో భాగంగా 20 వ డివిజన్ లో కార్పొరేటర్ గుండేటి నరేందర్ ఆధ్వర్యంలో నన్నపునేని నరేందర్ తిలక్ రోడ్ లో 30 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు అనంతరం బిఎన్ రావు కాలనీ కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులు, 18.50 లక్షలతో కాశిబుగ్గ ట్యాంక్ నుండి తిలక్ రోడ్ బొమ్మ వరకు 18.10 లక్షలతో కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, డివిజన్ అధ్యక్షుడు మమ్మద్ ఇగ్బాల్, వివిధ డివిజన్ కార్పొరేటర్లు. ముఖ్య నాయకులు. మహిళా నాయకులు. యూత్ నాయకులు పాల్గొన్నారు.



## తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య



**వరంగల్, అక్టోబర్ 4, మనం ప్రతినిధి :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని ఓటరు తుది జాబితా ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం వరంగల్ జిల్లాలో మొత్తం 7,33,454 మంది ఓటర్లు ఉన్నారని, నర్సంపేట నియోజకవర్గంలో 2,26,617 మంది, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 2,46,282 మంది, వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,60,555 ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. వీరితో పాటు మూడు నియోజకవర్గాలలో కలిపి మొత్తం 590 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామని చెప్పారు. జిల్లాలో ఇంకా ఎవరైనా అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు కావాలన్నారు.